నమస్తే తెలంగాణ

# నిపుణ

Guide to Excellence

nipuna

Every Wednesday Free Suppliment

www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

4 సెప్టెంబర్ 2024

పేజీలు 8

నమస్తే మిత్రమా!

నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే పత్రికలకు చందాదారులు కావాలనుకొంటున్నారా?

ఈ కింది నంబర్‌కి మిస్డ్‌కాల్ ఇవ్వండి

96725 33434

మరిన్ని వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.

86396 99985

86396 99986

రైల్వే.. దేశంలో అతిపెద్ద ఉద్యోగులు కలిగిన సంస్థల్లో ఒకటి. ఇటీవల వరుసగా పలు నోటిఫి కేషన్లు విడుదల చేసిన రైల్వే మంత్రిత్వశాఖ మరో భారీ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణులైన వారికి ఇదొక సువర్ణావకాశం. రైల్వే శాఖ విడుదల చేసే క్రేజీ నోటిఫికేషన్లలో ఒకటైన ఎన్‌టీపీసీ నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నేపథ్యంలో ఆ వివరాలు సంక్షిప్తంగా...




# రైల్వేలో జాబ్ సైరన్

## ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణులకు అవకాశం
## ఎన్‌టీపీసీ నోటిఫికేషన్ ద్వారా భర్తీ

### రైల్వే 'ఎన్‌టీపీసీ'

- రైల్వే మంత్రిత్వశాఖ నుంచి నాన్–టెక్నికల్ పాపులర్ కేటగిరీస్ (ఎన్‌టీపీసీ) గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్ పోస్టుల భర్తీకి ఎన్‌టీపీసీ సెంట్రలైజ్డ్ ఎంప్లాయ్‌మెంట్ నోటీస్ నం.05/2024, 06/2024 విడుదలైంది.

**మొత్తం ఖాళీల సంఖ్య:** 11,558

**పోస్టుల వారీగా ఖాళీలు:**

**గ్రాడ్యుయేట్ పోస్టులు: 8113**

**వీటిలో..**

- చీఫ్ కమర్షియల్ కమ్ టికెట్ సూపర్‌వైజర్– 1736
- స్టేషన్ మాస్టర్ – 994
- గూడ్స్ ట్రెయిన్ మేనేజర్– 3144
- జూనియర్ అకౌంట్ అసిస్టెంట్ కమ్ టైపిస్ట్– 1507
- సీనియర్ క్లర్క్ కమ్ టైపిస్ట్– 732

**అర్హతలు:** గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ ఉత్తీర్ణత

**వయస్సు:** 2025, జనవరి 1 నాటికి 18– 36 ఏండ్ల మధ్య ఉండాలి.

**అండర్ గ్రాడ్యుయేట్ పోస్టులు – 3445**

**వీటిలో...**

- కమర్షియల్ కమ్ టికెట్ క్లర్క్– 2022
- అకౌంట్స్ క్లర్క్ కమ్ టైపిస్ట్– 361
- జూనియర్ క్లర్క్ కమ్ టైపిస్ట్– 990
- ట్రెయిన్ క్లర్క్ – 72

**అర్హతలు:** గుర్తింపు పొందిన బోర్డు/సంస్థ నుంచి అండర్‌గ్రాడ్యుయేట్ కోర్సు ఉత్తీర్ణత లేదా ఇంటర్ లేదా తత్సమాన కోర్సు ఉత్తీర్ణత

**వయస్సు:** 2025, జనవరి 1 నాటికి 18–33 ఏండ్ల మధ్య ఉండాలి.

**ఎంపిక విధానం**

- పై రెండు రకాల పోస్టుల భర్తీకి ఎంపిక విధానం నోటిఫికేషన్‌లో ఉంటుంది. వివరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు

**నోట్:** దేశంలోని ఆయా ఆర్‌ఆర్‌బీల్లో ఖాళీలు, పరీక్ష విధానం నోటిఫికేషన్‌లో ఉంటాయి. దీనికోసం ఆర్‌ఆర్‌బీ వెబ్‌సైట్‌ను చూడవచ్చు

**కేశవపంతుల వేంకటేశ్వరశర్మ**

### ముఖ్యతేదీలు

OCTOBER 13

OCTOBER 20

- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో గ్రాడ్యుయేట్ పోస్టులకు –సెప్టెంబర్ 14 నుంచి, అండర్ గ్రాడ్యుయేట్ పోస్టులకు సెప్టెంబర్ 21 నుంచి ప్రారంభం
- **చివరితేదీ:** గ్రాడ్యుయేట్ పోస్టులకు –అక్టోబర్ 13, అండర్ గ్రాడ్యుయేట్ పోస్టులకు– అక్టోబర్ 20
- **వెబ్‌సైట్:** https://rrbsecunderabad.gov.in

**నోట్:** రైల్వే శాఖ ఇటీవల విడుదల చేసిన..1376 పారామెడికల్ పోస్టుల దరఖాస్తుకు చివరితేదీ సెప్టెంబర్ 16